నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి..

నవతెలంగాణ- నవాబ్ పేట



జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కష్ణ ,టిబి నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సి ఎఫ్ ఎక్రే క్యాంపు మండల పరిధిలోని లింగం పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం 132 మందికి పరీక్షించి అందులో 52 మందికి కళ్ళే పరీక్షల్ నాట్ పరీక్ష 03 చేశామని టి బిస్టిల్స్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వేత,వైద్య సిబ్బంది రాజు వేణు సంతోష రామేశ్వరి ఆశా కార్యకర్తలు అజంతా సుశీల లింగం పల్లి పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలో నీ ఇబ్రహీంబాద్ గ్రామంలో బోవ్వి నీలమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుకున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందరరెడ్డి అంత్యక్రియల కోసం 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టి అధ్యక్షులు మహేందర్ కో.ఆర్డినేటర్ జె వెంకటయ్య, చెన్నయ్య ,గ్రామా కమిటీ అధ్యక్షులు ప్యాట సత్యరెడ్డి ,జోగు వాసు, ఎర్ర ఆంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, మాసయ్య, కొండయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలి

నవతెలంగాణ హన్వాడ



పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడితగ్గించాలని మండల ఎంపీడీఓ ఏశోదమ్మకు, ఈఓపిఆర్‌డి కృష్ణాజిరావుకు పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంగా నిధులు లేక చేసిన పనులకు బిల్లులు రాక గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. సర్వే లపేరుతో అనేక పనులు చేయించి పని ఒత్తిడి కి గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నర్మదా ,లక్ష్మి ,సుభద్ర, వంశీ కష్ణ దీప్తి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై అధికారుల సమీక్ష

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ,గ్రామాల్లోని మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ వన నర్సరీలలో వంద శాతం బెడ్లు ఏర్పాటు చేసిన గ్రామాలలో విత్తనాలు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని,టాక్స్ కలెక్షన్స్,తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు చేశారు. గ్రామలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బద్రు నాయక్, ఏపీవో జ్యోతి ఈసీ రెడ్యా నాయక్, క్షేత్రస్థాయి అధికారులు జైపాల్ రెడ్డి విక్రమ్ శివ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి -ఏపీఎం

నవతెలంగాణ -నవాబ్ పేట

మహిళా సంఘాల సభ్యులు ,వివోఏలు తమ గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య సిబ్బందితో మమేకమై దృష్టి సారించాలని ఏపీఎం జీవరత్నం సూచించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కేంద్రంలో ఆరోగ్య నిపుణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం పై పర్యవేక్షణ ఉండాలన్నారు. అంటువ్యాధుల నివారణ చర్యల గురించి కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి సంబంధించిన సిబ్బందితో కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, వీవోఏ లు ,వైద్య సిబ్బంది, పీహెచ్ఎన్ బాలమ్మ ,సూపర్ వైజర్ విజయమ్మ ,హెల్త్ అసిస్టెంట్ శరభ లింగం, ఏపీఓ జ్యోతి, సీసీ హరిత, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- బాలానగర్



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా సోమవారం బాలానగర్ మండల కేంద్రం లో పెద్దయపల్లి చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి శ్రీనివాసరావు , నేరాలపల్లి మాజీ ఎంపీటీసీ లింగు నాయక్, అప్పాజీపల్లి మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, గోపినాయక్ పాల్గొన్నారు.

మిడ్జిల్ : కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్. బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బాల్ రెడ్డి, బాలు, శ్రీనివాస్ గౌడ్, జంగారెడ్డి, నామిని శ్రీనివాసులు, జగన్ గౌడ్, వెంకటయ్య, మంగలి నరసింహులు, బంగారు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్ పేట : కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా నవాబ్ పేట మండల కేంద్రం బస్టాండ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను కాంగ్రెస్ నాయకుల సందర్శన

నవ తెలంగాణ- బాలానగర్

మహబూబ్ నగర్ జిల్లాలోని బాలానగర్ మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ చైర్మన్ లింగం నాయక్,విజయ నాయకుడు ఆధ్వర్యంలో ఆకస్మికంగా సోమవారం సందర్శించారు. కార్యక్రమంలో కొన్ని సమస్యలపైన ఆరాధించారు. ఈఎంఆర్ పెరిగిన కాస్మొటిక్ ఛార్జ్ ప్రకారం మెను ఇంప్లిమెంట్, నాణ్యమైన భోజనం ఏర్పాటు గురించి, ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి గారిని, వైస్ ప్రిన్సిపల్‌ని అడిగి చర్చించారు. ప్రస్తుతం బాలికలకు కేటాయించిన డార్మేంట్రి నిరుపయోగంలో ఉంచడానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు.. ఉండాల్సిన స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లో స్థానికంగా లేకున్నా రిజిస్టర్ పెట్టడంపై వారిపైన ఆగ్రహించారు.

సరిహద్దు గోడ సమస్యలు,పారిశుద్ధ్య సౌకర్యాలు,తాగునీటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. బాలికల వసతి గృహంలో అవసరమైన సౌకర్యాలు లేవని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

అడ్మినిస్ట్రేషన్ భవనం సమస్య

విద్యుత్ కనెక్షన్ సమస్యల కారణంగా కొత్త అడ్మినిస్ట్రేటివ్, వెల్‌నెస్ సెంటర్ మరియు బాలికల వసతి గహాల భవనాల అప్పగింత అసంపూర్తిగా ఉందన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, విద్య, భద్రత ,విద్యార్థుల శ్రేయస్సుపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలను చూపవచ్చు. ఈ సమస్యలను పరిష్కరించడంలో మీ తక్షణ శ్రద్ధ మద్దతును నేను దయతో అభ్యర్థిస్తున్నాను. మా విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సష్టించడానికి వేగవంతమైన ప్రతిస్పందన ,అవసరమైన చర్య కోసం మేము ఆశిస్తున్నాం. కార్యక్రమంలో శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బద్రు నాయక్ మండల ఆదివాసీ చైర్మన్, వెంకట్ నాయక్ పాల్గొన్నారు...



ప్రజావాణిలో ఫిర్యాదులు రాలేవు : ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు కానీ ఏ ఒక్క శాఖకు సంబంధించిన ఫిర్యాదు అందలేదని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో ప్రతి అధికారి సోమవారం ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తమ సమస్యలను నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు. ఏ శాఖకు సంబంధించిన సమస్యలపై అయిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి శాఖ విద్యుత్ ఏఈ సంతోష్ పంచాయతీ రాజ్ శాఖ అబ్కారీ శాఖ పోలీసు శాఖ అటవీ శాఖ శిశు సంక్షేమ శాఖ విద్యా శాఖ సంబంధించిన అధికారులు హాజరయ్యారు

ఆఫ్‌లైన్‌లో ఆదేశాలు... ఆన్‌లైన్ దోపీడీ..

- ఇసుక అక్రమాలు ఇంతింత గాదాయా
- అధికారుల ఆదేశాలు భేఖాతర్
- రాత్రిపగులు ఇసుక మాఫియా
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అక్రమార్కుల బెడద నుంచి ఇసుక తరలిపోకుండా కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతుంటే మా ఇసుక మా వాహనం విధానంను తెచ్చి ఇష్టానుసారం ఇసుక తరలిస్తుంటే అధికారులు పోలీసులు, ప్రజాప్రతినిధులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విధానం ద్వారా ఇసుక ఆగడాలను మాఫియాను కట్టడి అవుతుందని అనుకుంటే గతం కంటే ఎక్కువ రాత్రిపగలు తేడా లేకుండా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇసుక అవసరం ఉన్నవారికి కూపన్లు ఇచ్చేవారు. ఈ విధానం వల్ల అరాచకాలు మరింత పెరిగాయి. ఇసుక తరలింపుపై రెవెన్యూ అధికారులు సైతం చేతులు ఎత్తేశారు. దీంతో మాఫియా ఆగడాలకు అంతూ లేకుండా పోయింది. సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తీసుకరావడానికి అధికారుల ప్రయత్నంలో ఇసుక మాఫియానే లాభా పడుతుందని విమర్శలొస్తున్నాయి. వాహనాలకు ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడం ద్వారా అక్రమాలను అరికట్టవచ్చని అనుకున్నారు. అయితే ఒక చాలాన్‌తో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ముఖ్యంగా టిప్పర్ల



ద్వారా చేరవేయడం, డంపులు చేయడం నిషేధించారు. అయినా.. ఒక్కో దగ్గర వందల టిప్పుర్లను స్టాక్ చేశారు. 360 డిగ్రీల కెమెరాలు ఏర్పాటు చేస్తే అక్రమాలు అరికట్టే అవకాశా లున్నాయి. ఇసుక తరలింపు కోసం ప్రత్యేక అధికారులు ఉండటంతో పాటు మైనింగ్, పోలీసు, రెవెన్యూ అధికారుల మధ్య సమ న్వయం ఉండి ఇసుకను అక్రమంగా తరిలిపోకుండా చూడాలని సమీప ప్రజలు కోరుతున్నారు.

అక్రమాల మయం : ఉమ్మడి జిల్లాలో ఇసుకలో అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో చాలాన్ కడితే ఇసుకను తీసుకోపోచ్చు. క్షేత్రస్థాయిలో మాత్రం అలా జరగడం లేదు. ఒక చాలాన్‌తో పొద్దస్తమానం రాత్రంతా ఇసుకను చేరవేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కరువ య్యింది. పోలీసులు మామూళ్లు తీసుకొని మాఫి యాకు సహకరి స్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొయిల్ కొండ, దేవరకద్ర, అలంపూర్ ప్రాంతాలలో ఇసుక అక్ర మాలు అధికంగా ఉన్నాయి. కృష్ణ, తుంగబద్రనది పరివా హక ప్రాంతాలలో ఈ అక్రమ దందా అధికంగ జరుగు తోంది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉండే దుందుబీనదిలో ఇసుక నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. ఆవులోనిపల్లి, ఆవంచ, సిర్సవాడ, మేడిపూర్, పొల్మూరు, గుట్టలపల్లి, నడిగడ్డ, రామగిరి, రఘుపతిపేట, ఉప్పునుంతల,కంసానిపల్లి,డిండి చింతపల్లి, పోతారెడ్డి, ఉల్పర తధితర గ్రామాల పరిధిలో ఉండే ఇసుక రీచ్‌లపై ప్రజాప్రతినిధుల కన్ను బడింది. ఇసుకమాఫియా వత్తడికి లొంగి ఇసుకను విచ్చలవిడిగా తరలించేందుకు సహక రిస్తు న్నారు. మా ఇసుక మావాహనం పేరుతో అనుమ తులిచ్చి ఇసుక అక్రమాలలో వీరి ఎమ్మెల్యేలు, ఎంపీల పాత్ర ఉందన్న విమర్శలు ఉన్నాయి.

న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాం : గ్రామస్తులు

ఇసుక తరలింపు ఆపకపోతే మేము న్యాయం స్థానాన్ని ఆశ్రయిస్తాం. ఇప్పటికే కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామస్తులు ఇసుక తరలింపును ఆపాలని కోర్టుకు వెళ్లారు. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు పరిశీలించి ఇసుక తరలించరాదని స్టే ఇచ్చింది. ఈ మధ్యన నడిగడ్డ నుంచి ఇసుక తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఇసుక తరలిస్తున్నారు. అనుమతి పత్రాలు చూపమంటే నిరాకరిస్తున్నారు. దీంతో ఆగ్రహానికి గురై నడిగడ్డ గ్రామ ప్రజలు రెండు, మూడు రోజులు దీక్షలు చేసి ఇసుక అక్రమాలను అడ్డుకున్నారు. అయినా పోలీసులు, అధికారుల చొరువ వల్ల తరలిపోతున్న ఇసుకను ఆపడానికి నడిగడ్డ గ్రామ ప్రజలు కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. బోరుబావులు ఎండిపోతున్నాయి. తాగేందుకు సైతం మాకు నీళ్లు కరువుయితాయి. పశుపక్షాదులు, మూగ జీవాలు తాగునీరు లేక విల విల లాడుతాయి. చివరికి జల చరాలకు ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది. అందుకే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అధికారులను ఎంత వేడుకున్నా.. ఇప్పుడు ఒకబండికి ఆన్‌లైన్‌లో చాలాన్ కట్టి పదుల సంఖ్యలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. మా ఇసుక మా వాహనం పథకంలో భాగంగా జరిగే అక్రమాలకు అధికారులే బాధ్యత వహించాలని ప్రజాసంఘాల నాయకుల మండిపడ్డారు. రాత్రిపగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్న మాఫియాను కట్టడి చేయాలని కోరుతున్నారు.



ఇసుక తరలిస్తుంటే చూస్తూ ఊరుకోం.

మాతాత తండ్రుల నుంచి ఇసుక ఆధారంగా ఫిల్టర్ పాయింట్ల ద్వారా బోరు బావులు తవ్వి సాగునీటిని పారించుకుంటున్నాం. ఇప్పుడు ఇసుక తీస్తే.. సాగు, తాగునీటితో పాటు ఈ ప్రాంతంలో పశుపక్షాదులకు తాగునీరు కూడా దొరకదు. రూ.8 కోట్లు ఖర్చు పెట్టి చెక్‌డ్యాం నిర్మించారు. ఇసుక ఇలాగే తరలిస్తే.. చెక్‌డ్యాం కూలే ప్రమాదముంది. ఇప్పటికైనా అధికారులు వెనక్కి తగ్గకపోతే రైతులు ఎంతటి త్యాగాలకైనా వెనకాడరు.

బస్వారెడ్డి, రైతు,
నడిగడ్డ, తెలకపల్లి మండలం,నాగర్‌కర్నూల్ జిల్లా

18, 19నలో

వామపక్ష పార్టీల నిరసనలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 18 19 తేదీలలో జిల్లా వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి సంపన్నులకు రాయితీలు పెంచిందన్నారు. సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని వామపక్ష పార్టీలు విమర్శించాయి. ఈ బడ్జెట్ కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను రూపొందించి, వీటికి మద్దతుగా ప్రజలను సమీకరించాలని నిర్ణయించాయి. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలని కార్పొరేట్ పనులు పెంచాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరకు హామీ కల్పించాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించడం ఆపాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50శాతం కేటాయింపులు పెంచాలని పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లు ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈ నెల 18, 19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో 18న మండల కేంద్రాల్లో , 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు.

ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ -మహబూబ్ నగర్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి .76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను వెంటదివెంట పరిశీలన జరుపుతూ, ప్రజావాణి సైట్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో జిల్లా అధికారులకు కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు మండలం లో ఎంపిక చేసిన గ్రామం లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు ఎంపీడీఓ లాగిన్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ కు పుష్ చేయాలన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి ఆమోదం తో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులను పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి మండలం లో పరిశ్రమల శాఖ,బ్యాంక్‌ల ద్వారా రుణం అందించి ఇటుకలు తయారీ, సెంట్రింగ్ యూనిట్ యూనిట్ లు ఏర్పాటుకు డి.ఆర్.డి. ఓ, మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు,యువజన గ్రూప్ అనుసంధానం చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌సిఎస్. టిబీసీ,మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కెజిబివి లు మండల ప్రత్యేక అధికారులు తనిఖీ లు నిర్వహించి పర్యవేక్షణ కొనసాగి ంచాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. సమీకత జిల్లా కార్యాలయాల సముదాయంలో అన్ని కార్యాలయాల ఉద్యోగులు బయో మెట్రిక్ హాజరు తప్పని సరి అన్నారు. అనుమతి లేకుండా గైర్హాజరు అయిన వారిపై,ఆలస్యంగా వచ్చిన హాజరు ను సమావేశం లో సమీక్షించి అటువంటి ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పాలకులం కాదు... సేవకులం

- అభివృద్ధిలో రాజీపడం
- రాజకీయాలలో విలువలు ముఖ్యం
- 14 నెలలో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు

:మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,

మేము ఎన్నికలకు ముందే చెప్పాం పాలకులం కాదు కేవలం సేవకులమే, అదే మాటకు కట్టుబడి ఉనాం. రాజకీయాలలో పక్షపాతం, హింస,దౌర్జన్యాలు సరైన పరిణామాలు కావు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎక్కడా రాజీపడటం లేదు. 14 నెలల కాలంలోనే మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సుమారు రూ. 200 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు చేశాం. అప్పుల ఊబీ నుండి కూడా ప్రతి నెల మొదటి తేదిన వేతనాలు ఇచ్చే వరకూ వచ్చాం. రుణమాఫీ,రైతు బరోసా, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయా ణంతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేసూ్తా... నిజమైన ప్రజాస్వామ్యం ఎలా ఉండాలో నిరూపిస్తున్నామని నవతెలంగాణ ప్రతినిధితో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : మహబూబ్‌నగర్ పట్టణ సమస్యల పరిష్కారం కోసం మీరు చేస్తున్న కృషి ఏమిటి ?

యెన్నం : 14 నెలల కాలంలో ఇప్పటికే రూ.200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నాం. కొన్ని ప్రారంభ దశలో మరికొన్ని ముగింపు దశలో ఉన్నాయి. అప్పుల రాష్ట్రం నుంచి బయట పడి నేడు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల వేతనాలు ఇస్తున్నాం.

నవ :బస్టాండ్ సమీపంలోని ఆస్పత్రి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. పాత భవనాలను ఎలా వినియోగించుకుంటారు. ?


యెన్నం : ఆస్పత్రి పూర్తి చేయడానికి ఇంకా రూ. 200 కోట్లు అవసరం పడుతుంది. మరో ఏడాదిలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. పాత ఆస్పత్రి వినియోగంలోకి తెచ్చి అక్కడ మదర్ చైల్డ్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్‌తో పాటు ఆధునిక వైద్యం అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. పంచాయితీరాజ్ గెస్ట్ హౌజ్‌లో లర్నింగ్ సేంటర్ ఏర్పాటు చేయబోతున్నాం.

నవ :ఎడ్యూకేషన్ హబ్‌లో భాగంగా మీరు ఎటువంటి విద్యాలయాలు ఏర్పాటు చేయబోతున్నారు.

యెన్నం : ఇప్పటికే న్యాయ కళాశాల , ఇంజనీరింగ్ కళాశాల వచ్చింది. ఇది వరకు ఉన్న కళాశాలలను అప్‌గ్రేడ్ చేసి ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మైనార్టీ కళాశాలను ఏర్పాటు చేయబోతున్నాం. ఉమ్మడి జిల్లా కేంద్రంలో హైదరాబాద్‌లో ఉండే విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నాం.

నవ :ఇసుక అక్రమాలపై మీరు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు.

యెన్నం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానంలో ఓ పాలసీని తీసుకరాబోతున్నారు. గత పాలకులు తెచ్చిన మా ఇసుక మా వాహనం విధానం ఫెయిల్ అయ్యింది. అందుకే ఒక పటిష్టమైన ఇసుక విధానం తెచ్చి ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను చేరవేయడం సులభతరం చేయబోతున్నాం. ఇసుక చేరవేయడంలో జిల్లా కలెక్టర్ నియమ నిబంధనలను ప్రజలకు తెలియచేస్తారు.



నవ :మిగిలిన బైపాస్ రోడ్డును పూర్తి చేస్తారా... ట్రాఫిక్ సమస్యను ఎలా అధిగమిస్తారు.

యెన్నం : అప్పన్నపల్లి, తిమన్నపల్లి, దొడ్లోనిపల్లి, చిన్నదర్‌పల్లి నుండి రోడ్డుకు బైపాస్ రోడ్డును కలుపుతాం. పెరుగుతున్న పట్టణీ కరణ వల్ల ట్రాఫిక్ సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా తిరుమల దేవునిగుట్ట, బోయపల్లి గేట్ దగ్గర ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. ఇక్కడ అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అండర్ వే గాని ఫ్లైఓవర్ గాని ఏర్పాటు చేస్తాం.

నవ : కేంద్ర బడ్జెట్‌పై మీ అభిప్రాయం ఏమిటి ?

యెన్నం : కేంద్ర బడ్జెట్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు తీరని నిరాశ మిగిల్చింది. పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం వంటి జాతీయ స్థాయి ప్రాజెక్టులకు నిధులు కెటాయించలేదు. ఇంకా రైల్వే, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, పరిశ్రమలు, మధ్యతరగతి వర్గాలను విస్మరించి కార్పోరేటు వారికే పెద్ద పీట వేసింది. అందుకే ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తడి తెచ్చి తెలంగాణలోని ప్రాధాన్యత రంగాలకు నిధులు పెంచేలా కృషి చేస్తా.

నవ : నైపుణ్యం పెంపుదల కోసం మీరు చేస్తున్న కృషి ఏమిటి ?

యెన్నం - స్కిల్ సెంటర్ త్వరలోనే ఏర్పాటవుతోంది. స్కిల్ సెంటర్ల ఏర్పాటతో ఉద్యోగాల విషయంలో బరోసా కలుగుతోంది. కంపెనీలు, విద్యాసంస్థలు తథతర వాటిలో నైపుణ్యం కల్గిన వారికే అవకాశాలు వస్తాయి. పంచాయితీ రాజ్ శాఖలో రోడ్లకోసం ఇప్పటికే 40 కోట్లు ఖర్చు చేశాం.

నవ :జిల్లా కోర్టులను మార్చుతున్నారని తెలుస్తోంది నిజమేనా ?

యెన్నం: మరో 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని మనం భవనాలు నిర్మిస్తున్నాం. పాతప్రదేశంలో అయితే ఇరకుగా ఉంటుంది. రెవెన్యూ స్థలం కోర్టుకు ఇచ్చేలా లేరు. అందుకే తప్పని పరిస్థితుల్లో మార్చాలన్న ఆలోచనలో ఉన్నాం.

నవ : పరిశ్రమలు రావడం లేదనే విమర్శలున్నాయి కదా ?

యెన్నం : జిల్లాకు ఇప్పటికే అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఏకకాలంలో విధానం వల్ల వస్తున్నమాట నిజమే. అయితే దరఖాస్తు చేసుకున్న వారంలో అడిగి ప్రతి డాక్యుమెంటు ఇస్తే...వెంటనే పరిశ్రమలకు నుమతులు వస్తాయి. అమర రాజా కంపెనీలో 400 మంది ఉద్యోగాలు వస్తాయి. అనేక కంపెనీలు త్వరలోనే వస్తాయి. ఆదిశగా కృషి చేస్తున్నాం.

నవ : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదనే విమర్శలోస్తున్నాయి ?

యెన్నం : నిజమే ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రుణమాఫి ఏక కాలంలోనే రెండు లక్షలు మాఫీ చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం. గత పాలకులు తీసుకున్న ఏడు లక్షల కోట్ల అప్పులకు రూ. 65 వేల కోట్లు వడ్డీ కడుతున్నాం. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు నిర్మించి ఇస్తాం. గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 20 లక్షల ఆరోగ్య బీమా పూర్తి స్థాయిలో అందించాం.

నవ : ఇటీవల ఎమ్మెల్యేలు 10మంది రహస్య సమావేశం చేశారన్న ఆరోపణలపై మీ అభిప్రాయం ఏమిటి ?

యెన్నం : సమావేశాలు జరిగితే అది కుట్ర అని ఎలా అంటారు. ఎక్కడైనా పథకాలు వేగవంతంగా అమలు కావడానికి మనుసులు కలిసిన వారు మాట్లాడుకుంటారు. అంతమాత్రాన అది రహస్య సమావేశం ఎలా అవుతోంది. సర్పంచులు, జడ్పీటీసీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అనేక సార్లు కలిసి సమాలోచనలు చేస్తారు.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

యెన్నం : ప్రజల సమస్యలు అధికారులు ప్రజాప్రతినిధులకు చెప్పి న్యాయం పొందండి. ముఖ్యంగా విమర్శలు మాని రాజకీయాలకతీతంగ పనులు చేయించుకొండి. అన్ని రాజకీయ పార్టీల వారిని సమనంగా చూస్తాను. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులకు అందించడానికి సహకరస్తా.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

'ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు'



నవతెలంగాణ- వీపనగండ్ల

పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ పుష్పలత అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు ఆదేశానుసారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ విద్యార్థినిలు పరీక్షల గురించి ఆందోళన చెందకుండా సాధించాల్సిన లక్ష్యాలను పరీక్షలు ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చదువు పట్ల ఆసక్తి ప్రణాళిక రూపొందించడానికి మానసిక ఒత్తిడి తగ్గించే యోగా సాధన ఆటలు, లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడే పద్ధతులను ఎలా అనుసరించాలో వివరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ కోఆర్డినేటర్ మహేశ్వర చారి పాఠశాల అధ్యాపక బృందం సిబ్బంది ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన జమ్ము గడ్డిని తొలగించాలని ఎస్ఈకి వినతి

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కే ఎల్ ఐ ,బీమా కాల్వలో పెరిగిన జమ్ము గడ్డిని తొలగించాలని పెబ్బేర్ జూరాల ఎస్ఈ శ్రీనివాసులకు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక అధి,కారి కల్వరాల నరసింహ అంద జేశారు.త్వరలో సంబంధిత కాంట్రా క్టుతో మాట్లాడి జమ్ము గడ్డిని తొల గించేందుకు చర్యలు తీసుకుం టామని ఎస్ ఇ హామీ ఇవ్వడం జరిగిందని కల్వరాళ్ల నరసింహ పేర్కొన్నారు

జీపీ డబ్బులు చెల్లించాలని ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ- పాన్‌గల్

మండల పరిధిలోని గ్రామాలలో ఫిబ్రవరి 2024 నుండి 2025 వరకు గ్రామ స్పెషల్ అధికారులు పనిచేసిన పెండింగ్ డబ్బులు మంజూరు చేయాలని పవన్ కళ్యాణ్ ఎంపీడీవోకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ పాలకవర్గం కాలపరిమితి ఫిబ్రవరి ముగిసింది. నేటి వరకు గ్రామ స్పెషల్ అధికారులతో పాలన కొనసాగిందన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు సొంత నిధులు 3, నుండి ఆరు లక్షల వరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. ఆర్. సునీత



నవతెలంగాణ వనపర్తి

మార్చి నెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత అన్నారు. వనపర్తి జిల్లా న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పోలీస్ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్చ్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై వనపర్తి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ క్రిమినల్ కాంపౌండబుల్ ఎస్ టి సి, డ్రంక్ అండ్ డ్రైవ్, మెయింటెనెన్స్ కేసులను కక్షిదారులు రాజీతో పరిష్కరించుకోవాలని కోరారు. పోలీస్ శాఖ వారు కక్షిదారులతో సంప్రదించి ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వీ.రజని జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల న్యాయమూర్తులు, అన్ని కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, ఆర్డిఓ, జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



నవతెలంగాణ- పెబ్బేరు

అసెంబ్లీ కే రాని కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు కోల్పోయా రని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం సాయంత్రం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి కి చెందిన ఎలక్ట్రికల్ షాప్ దగ్ధమై భారీ నష్టం జరిగిన సందర్భంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రజల తరఫున ప్రతిపక్ష హోదాను విస్మరించి అసెంబ్లీకి రాకుండా మొఖం చాటేసారని ఆయనకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కోల్పోయారన్నారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి లో పర్యటించనున్నారని మల్లు రవి అన్నారు. కార్యక్రమంలో భాగంగా లోన్ మేళా, స్కిల్ డెవలప్మెంట్, జాబ్ మేళా, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టానున్నారు అని చెప్పారు. లోన్ మేళ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, అదేవిధంగా జాబ్ మేళా, స్కిల్ డెవలప్మెంట్ దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. వనపర్తి పర్యటనలో రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తారని, అలాగే పూర్వ విద్యార్థులను కలిసి వనపర్తి అభివృద్ధిలో ముందు ఉంటారన్నారు. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు మల్లు రవి వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల మాదిరిగా గుండు సున్న దక్కుతుందని జోష్యం చెప్పారు. ఇప్పటికే వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ ప్రజల వద్దకు వెళుతున్నారని అన్నారు. ఎలక్ట్రికల్ షాపులో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమని భారీ ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గట్టు తిమ్మప్ప, డిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, నాయకులు రంజిత్ కుమార్, సురేం దర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రామన్ గౌడు, పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించుకుంటే చర్యలు: కమిషనర్

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో రోడ్డును ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు. ఆత్మకూర్ పట్టణం నందు గాంధీ చౌక్ నుండి అమరచింత రోడ్ ప్రధాన రహదారి ఆక్రమించి పాదచారులకు మరియు వాహన రాకపోకలకు ఇబ్బందులు కల్గిస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నటువంటి వ్యాపారస్తులకు మున్సిపల్ కమీషనర్ శశిధర్ నోటీసులు సోమవారం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంబడి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి వ్యాపార కార్యకలాపాలు,డ్రైనేజీ లపై ఏర్పాటు చేసిన ర్యాంపులు, మెట్లు కాంపౌండ్ వాల్‌లను 7రోజులలోగా తొలగించుకోవాలని లేనిచో మున్సిపల్ చట్టం -2019 ప్రకారం అట్టి వారిపై తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శశిధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ప్రారంభించాలి

- విడతల వారీగా ఐదు లక్షలు విడుదల
- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీవీపీ. గౌతం

నవ తెలంగాణ వనపర్తి

గ్రామ సభల ద్వారా ఆమోదం పొంది ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేందుకు పనులు ప్రారంభించాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యం.డి. వి.పి. గౌతం అన్నారు. సోమవారం వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి కొత్తకోట మండలం రామనాథపురం, వనపర్తి మండలంలోని అప్పాయపల్లి గ్రామాలను సందర్శించి లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. అప్పాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులు సువర్ణ, వరలక్ష్మి ల ఇండ్లను సందర్శించి, వారి ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్నారు. అప్పాయిపల్లి, రాజాపేట గ్రామాల్లో ఇదివరకే ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరగా, సానుకూలంగా స్పందించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నమూనా హౌస్ ను పరిశీలించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో హౌసింగ్ సంస్థ అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఎం డి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5.00 లక్షల విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయని,



పైరవీదారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. మార్చి 31 లోపు లబ్ధిదారులకు మొదటి విడత చెల్లింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ఆదిశగా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభిస్తే మొదటి విడత చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వెంటనే మొదటి దశ నిర్మాణానికి సంబంధించి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఫోటోలు తీసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ప్రతి దశలో పంచాయతీ కార్యదర్శులు ఫోటోలని పంపించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవోలు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు పంపే ఫోటోలను ఎంపీడీవోలు, ఏఈలు సూపర్ చెక్ చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్దేశిత డిజైన్ ఏమీ లేదని, 400 చదరపు గజాలలో వారికి నచ్చిన విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని చెప్పారు.ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలో ఇండ్ల నిర్మాణం ప్రారంభం అయిందని, మిగతా గ్రామాల్లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకుని, మార్చి 31వ తేది లోపు మొదటి దశ పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పైలట్ గ్రామాలు కాకుండా మిగతా అన్ని గ్రామాల్లోనూ నిజమైన అర్హుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణం కోసం ఇసుక గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దగ్గర్లోని రీచ్ నుంచి ఎమ్మార్వో అనుమతి ద్వారా ఉచితంగా ఇసుకను పొందవచ్చని చెప్పారు. లబ్ధిదారులు ట్రాన్స్పోర్ట్ భరించుకొని ఇసుకను పొందవచ్చు అని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఎమ్మార్వోలు రమేష్ రెడ్డి, కిషన్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు ద్రోహం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి

నవ తెలంగాణ -వనపర్తి

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, బడా బాబులకు అనుకూలంగా ఉందని ఈ బడ్జెట్తెలంగాణ కు ద్రోహం చేసిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిఐటియు కార్యాలయంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సం యుక్తంగా సోమవారం జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణకు ద్రోహం- బడా బాబులకు భోజ్యం లా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, బడా బాబులకు అనుకూలంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పేదలు పనిచేసే ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని అనేక ఉద్యమాలు నిర్మించిన ,మున్సిపల్ పట్టణాలకు విస్తరించాలని పోరాడిన, 200 రోజులు పని కల్పించాలని కూలి పెంచాలని ఉద్యమిస్తుంటే బడ్జెట్లో 3000 కోట్లు కోతపెట్టారని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎం ఎస్ పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టం చేశారు. రైతన్నలను మార్కెట్ శక్తులకు దోపిడీకి వదిలేసింది ఎరువుల సబ్సిడీలో 11 వేల కోట్ల రూపాయలు కోతబెట్టింది. వ్యవసాయ రంగానికి 10,000 కోట్ల రూపాయలు కోత పెట్టింది. భారతీయ భీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైంది. దేశ ప్రజల పొదుపుని స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పగించడం దేశభక్తి కాదు విదేశీ భక్తి .విద్యుత్తు రంగాన్ని





కూడా ప్రైవే టీకరించాలని ప్రతిపాదించారు. ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల మీద మోయలేని భారంగా తయార వుతాయి. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్ లో ఎలాంటి ప్రతిపాదనలు లేవు. యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని, సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు .12 గంటల పని విధానం పై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే ఆషాల ప్రసక్తి లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపులు లేవు. స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణకు గురించి గానీ 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు కానీ బడ్జెట్లో లేవు. 16శాతం ఎస్సీలకు ఐదు శాతం బడ్జెట్, 15శాతం ఉన్న మైనార్టీలకు 0.05శాతం ,ఏడు శాతం ఉన్న గిరిజనులకు రెండు శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారు .కాబట్టి ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ .తెలంగాణ పట్ల రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత 11 ఏళ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వివక్ష కొనసాగుతూనే ఉంది .విభజన హామీలు నెరవేర్చలేదు. వెనుకబడిన జిల్లాలకు ఎటువంటి కేటాయింపులు లేవు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థకు కేటాయించాల్సిన బొగ్గు బ్లాక్లను వేలంపాటలు అమ్మకానికి పెడుతూ సంస్థలు దివాలా తీయించే ప్రయత్నం చేస్తున్నది. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు సంస్కరణను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా మహాదాత నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి బాల్ రెడ్డి పరమేశ్వర చారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ బుచ్చమ్మ సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు మధు పుష్ప కురుమయ్య శీను రాధా లాలు కార్మికులు పాల్గొన్నారు.

అర్జీలను వేగంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ -వనపర్తి

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో యాదయ్య తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక అధికారులు వసతి గృహాలను పర్యవేక్షించాలి

మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అవసరాలు ఏమేమి ఉన్నాయి అనే విషయాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఉపాధి హామీ సిబ్బందికి పని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు విడుదల చేయాలని రాస్తారోకో



నవతెలంగాణ పాన్‌గల్

రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని అన్నారం స్టేజి దగ్గర ప్రధాన రోడ్డు మీద మూడు గంటలపాటు రైతులు రాస్తారోక్ నిర్వహించారు. ఎల్ ఐ 8 మైనర్ కాలువ, 4 ,5 కాలువల ద్వారా అన్నారం అన్నారం తండా శివారు గ్రామాలకు సాగునీరు అందిస్తామని అధికారులు పాలకులు ఆమె ఇవ్వడం జరిగిందన్నారు.ఆయకట్టు గ్రామ రైతులకు 200 ఎకరాల్లో సాగు చేయడం జరిగిందన్నారు పంటలు చేతికి రావడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందక ఎండిపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎక్కడికి అక్కడ బస్సులు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యాయి. వనపర్తి సీఐ కృష్ణ ఎస్సై శ్రీనివాస్ యాదవ్ బృందం పోలీసులు రైతులు చేస్తున్న రాష్ట్ర దగ్గరికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పడానికి ప్రయత్నం చేశారు. రైతులు వినకపోవడంతో సంబంధిత శాఖ కేఎల్ఐ 8అధికారులతో ఫోన్ ద్వారా సీఐ సమాచారం అధికారులకు అందించారు. ఈ మధుసూదన్ డిప్యూటీ వనపర్తి జిల్లా అధికారి రమాదేవి సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించేందుకు కాలువ మరమ్మతులు చేపట్టి పది రోజుల్లోగా రైతులకు సాగునీ అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేర్ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పెబ్బేర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెల్పారు.6వ తరగతిలో 100సీట్లతో పాటు7.8.9.10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెల్పారు. పరీక్ష ఫీజు ఓ.సి విద్యార్థులకు 200రూపాయలు బి.సి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలు చెల్లించాలి.దగ్గర్లోని మీ సేవ సెంటర్ కు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెల్పారు.

వరి చేను భూములకు నీటిపారుదల

- ఆపద్బాంధవులుగా నిలిచిన శరత్ రెడ్డి
- కొన్నూర్ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల..
- హర్షం వ్యక్తం చేసిన రైతులు...

నవ తెలంగాణ -మదనాపురం

బోర్లు ఎండిపోయి వరి చేను భూములు బీడు పడడంతో ఆవేదనకు గురైన రైతుల కండ్లు కళకళలాడుతున్నాయని కొన్నూరు గ్రామస్తులు తెలిపారు. మదనాపురం మండలంలోని నెల్విడి ఎత్తి పోతల పైపుల ద్వారా వచ్చే నీటిని కొన్నూరు లిఫ్ట్ నుండి రైతుల పొలాలకు దేవరకద్ర నియోజక వర్గ



సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కొన్నూర్ మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు మాట్లాడారు.సొంత ఖర్చులను వెచ్చించి ట్రాన్స్ఫార్మర్లు,పైపులైన్ల మరమ్మత్తులతో బీడు పడ్డ భూములు పచ్చదనంతో పారాలని ఆకాంక్షించి సోమవారం నీటిని కొన్నూరు లిఫ్ట్ నుండి వదలడం జరిగిందన్నారు.గ్రామంలోని రైతుల బాధలు తెలిసిన నాయకులు అనంత్ శరత్ రెడ్డి అని అన్నారు. ఆపద్బాం దవులుగా ప్రజలందరికి వెన్నుదన్నుగా నిలుస్తున్న శరత్ రెడ్డి కొన్నూరు,ద్వారకానగరం గ్రామాల రైతుల పంటలు దాదాపు ఎనిమిది వందల ఎకరాల వరకు నీటిని విడుదల చేయడం ఆనంద ంగా ఉందన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట స్వామి, కపేందర్ రెడ్డి,బొగ్గు చంద్రన్న, తిరుపతయ్య, వడ్డే అంజన్న, జి.చంద్రయ్య, నాగిరెడ్డి,గ్రామ రైతులు,యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- పెబ్బేరు

కేసీఆర్ జన్మదిన వేడుకలను పెబ్బేరు పురపాలక కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణ మండల అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటం ముందు కేక్ కట్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి ముఖ్య నాయకులుఎల్లారెడ్డి గోపి బాబు యల్లయ్య, విశ్వరూపం పెద్దింటి వెంకటేష్ ,రాజశేఖర్ ,సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ శివశంకర్ గౌడ్ సాయి రెడ్డి రామచంద్ర రెడ్డి ,సురేష్ వేణు రెడ్డి మూర్తి వెంకటేష్ పాల్గొన్నారు.

వీపనగండ : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ అని చిన్నంబాయి మండల జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రమమ్మ అన్నారు.మండల కేంద్రంలో చౌరస్తాలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేసి రెడ్డి వెంకట్రమమ్మ,మాజీ ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షురాలు తరగం లక్ష్మి కురుమయ్య ,కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాలలో సోమవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనం తరం పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గాయత్రి, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, శ్రీధర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు, పాల్గొన్నారు.

అమరచింతలో.. అమర చింత లో జరిగిన కార్యక్రమంలో రాజేందర్ సింగ్ స్వగృహం నందు కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపు కున్నారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు మల్లయ్య యాదవ్, నాయకులు వృద్ధులకు రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వి నారాయణరెడ్డి అవుల రామచందర్ యువ నాయకులు నరేందర్ రాము విష్ణు సంఘన సం గ న మౌని శేఖర్ ఎండి రుక్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- నేటి ప్రజావాణికి, 57 అర్జీలు,

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నవ తెలంగాణ
మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నేటి ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూల్చిన డంపింగ్ యార్డును పునర్ నిర్మించాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చిన్నకార్పాముల గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డంపింగ్ యార్డ్ ను కొందరు వ్యక్తులు అధికార అహంతో ఉద్దేశపూర్వకంగా తమ వ్యక్తిగత అవసరాల కోసం కూలగొట్టడం జరిగిందని అట్టి డంపింగ్ యాడనుకున్న నిర్మించాలని జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాధనంతో ప్రజా అవసరాల కోసం నిర్మించిన డంపింగ్ యార్డ్ ను కూలగొట్టిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకొని దానికి సంబంధించిన అమౌంట్ ని రికవరీ చేసి, డంపింగ్ యార్డ్ ని పునర్ నిర్మాణం చేయాలనీ అదే విధంగా సంబంధిత వ్యక్తులపై పోలీస్ కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామని తెలియజేయడం జరిగింది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దేశముని పరశురాముడు, మాజీ అధ్యక్షుడుపదిర భీమేశ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దుల ప్రవీణ్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శితిరుమల యాదవ్ కోట్ల సుధాకర్ రావు సింగిల్ విండో డైరెక్టర్ కొత్తపేట మేకల శివ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మండల నాయకులు,కృపేందర్ విజయ్, వెంకటయ్య తదితరులు పాల్గొ నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి..

నవతెలంగాణ- వెల్దండ



ఆమనగల్ పట్టణంలో బుధవారం జరిగే రైతు దీక్ష ను విజయవంతం చేయాలని బీ ఆర్ ఎస్ యుత్ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి కోరారు. మంగళవారం వెల్దండలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా పట్టణంలో జరిగే రైతు దీక్ష సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య హాజరవుతారని మండలంలోని కార్యకర్తలు , అభిమానులు , నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పండుగల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండలంలోని మాదారం గ్రామంలో నిర్వహించిన శ్రీ మల్లప్ప, ఎల్లమ్మ పండుగలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో యాదవులు ప్రతి ఏట అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ మల్లప్ప, ఎల్లమ్మ దేవతల పండుగల్లో భాగంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.

నవతెలంగాణ - వంగూరు

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ రావు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల ఉసురు పోసుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా విషయానికి వస్తే నూటికి పదిమందికి మాత్రమే పడిందని, రుణమాఫీ కూడా సగానికి సగం కాలేదని, రేషన్ కార్డుల ఊసే లేదని, వడ్లు కొనుగోలు చేస్తే బోనస్ ఇస్తామని ఇప్పటివరకు కూడా బోనస్ వేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని అన్నారు. మన మండల వాసి ముఖ్యమంత్రి అయితే ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అనుకున్నది నీటి మూటలుగానే మిగిలిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని ఆయన ఆరోపించారు. ఇప్పటికిప్పుడు లోకల్ ఎలక్షన్స్ పెడితే టిఆర్ఎస్ సత్తా ఏంటో తెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎల్లా గౌడ్ జీవన్ నర్సింహారెడ్డి ధర్మారెడ్డి నరసింహ సత్యం జంగయ్య నాగేష్ మురళి కమలాకర్ లచ్చు పకీర పరమేష్ దేవేందర్ అంజయ్య తదితరులు ఉన్నారు.

రక్షిత మహిళా సొసైటీకి రూ.50వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలో రక్షిత మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కొరకై తమ సిబిఎం ట్రస్ట్ నుండి 50 వేల రూపాయలను రక్షిత మహిళా సొసైటీకి సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్మాజీ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఆర్థిక సాయం చేశారు. సొసైటీ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళా మణులకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ, శిక్షణ సర్టిఫికెట్లను సొసైటీ సభ్యులతో కలిసి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.మహిళా అభివృద్ధికి , మహిళా సాధికారతే లక్ష్యంగా ఉపాధి అవకాశాలు కల్పించ డానికి తమ వంతు గా ట్రస్ట్ నుండి సహాయ సహకా రాలు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు

ప్రభుత్వ ఉద్యోగికి శుభాకాంక్షలు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

2008 డిఎస్సీ ఫలితాల్లో పీపనగండ్ల మండలం, బోల్లారం గ్రామానికి చెందిన "వడ్ల బ్రహ్మం" ప్రభుత్వ ఉద్యోగానికీ ఎంపికయ్యాడు కాని కోన్ని అనివార్య కారణాలచేత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన ఉద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేయలేదు. ఉద్యోగులు అందరూ కోర్టుకు వెళ్లారు అయితే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయినా ఉద్యోగులకు ఉద్యోగాలను ప్రకటించింది. దీనితో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఉద్యోగులు అందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దన్యవాదలు తెలియజేశారు. తదనంతరం హైదరాబాదులో ఉద్యోగం పొందిన వడ్ల బ్రహ్మన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగినేనిపల్లి మాజీ ఎంపిటిసి వనపర్తి జిల్లా మాజీ ఎంపీటీసీ ల పోరం అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాజ్ యాదవ్, నాయకులు శ్రీకాంత్ యాదవ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గువ్వలోనిపల్లి పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు మార్పాకుల రవీందర్ గౌడ్ పెనిమిళ్ళ వాస్తవ్యులు 27000 రూపాయల విలువగల హెచ్పి ప్రింటర్ ని ప్రధానోపాధ్యాయులు యల్. చందు నాయక్ చైతన్య టీచర్ కు స్వయంగా అందజేశారు. ఈ ప్రింటర్ విద్యార్థుల విద్యాభి వృద్ధికి కాలానుగుణంగా మారుతున్న వివిధ రకాల పరీక్షలు, విద్యార్థులకు వీక్లీ పరీక్షల ప్రశ్న పత్రాలకు పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల రిపోర్టులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రింటర్ దాత మార్పాకుల రవీందర్ గౌడ్ కు విద్యార్థుల తరపున, పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారం వల్ల పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయని కొనియాడారు.

ఒంటి గంటకే బడి బంద్

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని వెల్లమల్లపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఒంటి గంటకే బందు చేయడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వమేమో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని పగడ్బాలు పలికితే కొందరు ఉపాధ్యాయులు దానిని పెడచెవిన పెడుతున్నారు అన్న సంగతి తెలుస్తుంది. ఇంచార్జ్ ఎంఈఓ ని ఒంటి గంటకి బడి ఎట్లా బంధు అవుతదని అడిగాక అక్కడ ఉన్న ఇద్దరు టీచర్లలో ఒక టీచరు ట్రాన్స్ఫర్ మీద వేరే పాఠశాలకు వెళ్లిందని ఉన్న ఒక టీచర్ కూడా లీవ్ పెట్టుకున్నదని సర్ది చెప్పారు. అయినా కూడా ఒక టీచర్ ను ఏర్పాటు చేయాలి కానీ చేయలేకపోయామని సమాధానం ఇచ్చారు.



సమయపాలన పాటించని ప్రభుత్వ అధికారులు..

- దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తరహా తాహసీల్దార్‌లో బయోమెట్రిక్ విధానాన్ని కోరుతున్న ప్రజలు

అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు సమయానికి రావలసింది పోయి నిర్లక్ష్య ధోరణి గా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన సోమవారం ఉదయం ఉప్పునుంతల మండల కేంద్రంలోని చోటు చేసుకుంది. ఉదయం 11గంటలు కావస్తున్న మండల రెవెన్యూ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం లో ఏ పని జరగాలన్న మండల రెవెన్యూ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు 11 కావస్తున్న కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. 11 అవుతున్న కాలి కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలన తో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన్న ధీమాతో ఉద్యోగులు ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉదయం 11 గంటల సమయం అవుతున్న మండల రెవెన్యూ కార్యాలయం, ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో కాలి కుర్చీలను చూస్తే అర్థం అర్థమవుతుంది . ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి సస్పెండ్ చేయాలని, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఉన్నత అధికారులను కోరుకుంటున్నారు.



గనమోని కౌశిక్ చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- కొల్లాపూర్



కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న గనమోని కౌశిక్ అనే విద్యార్థి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు సోమవారం స్థానిక ఎస్సై ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే అరెస్టు చేయాలని వారిపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఇంటి వద్దకు వెళ్లి కౌశిక్ కు సంతాపం తెలియజేసి, వారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గనమోని కౌశిక్ మరణానికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చావుకు కారణమైన వారినీ తక్షణమే అరెస్టు చేయాలని వారి డిమాండ్ చేశారు, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థి పాఠశాల నుండి మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్లి ఇంట్లోనే శవమై ఉన్నాడని, కుటుంబ సభ్యులు తెలిపిన వివారాల ప్రకారం మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని,కౌశిక్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్గం శివవర్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూడవత్ తారా సింగ్ ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం పాషా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శివకుమార్ డివిజన్ నాయకులు కార్తీక్ కెవిపిఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు సిఐటియు నాయకులు పెబ్బేటి వెంకటస్వామి నాయకులు సాయి కిషోర్ సత్యము రాజు బాలరాజు తదితరులు పాల్గొన్నారు

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళ

నవతెలంగాణ కల్వకుర్తి టౌన్



ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు ఆధ్వర్యంలో విజయవంతంగా మహిళా జాబ్ మేళా పెద్దఎత్తున పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళలకు త్వరలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ డ్రైవ్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రా నిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం జాబ్ మేళలో పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది, త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టనున్నారు.ఈ సందర్భంగా. టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యంగా ఇంత మంచి అవవకాశన్ని కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి,వారికి అన్ని ఆర్థిక భరోసాను అందించి, వారు అన్ని రంగాలలో ముందుండి మహిళా సాధికారత సాధించడానికి ఎప్పుడు కూడా తన వంతు కృషి చేస్తానని ఈ జాబ్ మేళకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలోనియోజకవర్గ మహిళలు ,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు బృందంలో పాటు టాస్క్ సిబ్బంది, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు రాంచరణ్ ఎంపిక

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి దండు రామ్ చరణ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు నరహరి సోమవారం తెలిపారు. ఈనెల 2న నాగర్ కర్నూలు జిల్లాలోని కల్వకుర్తిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో తెలకపల్లి మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి దండు రామ్ చరణ్ అండర్ 16 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని వారు తెలిపారు. ఫిబ్రవరి 18న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో గల సింథటిక్ గ్రౌండ్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థి పాల్గొ పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నరహరి, ఫిజికల్ డైరెక్టర్ ఎత్తం బాలయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు విద్యార్థి దండు రాంచరణ్ ను అభినందించారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మండల ముఖ్య నాయకుల తో కలిసి , కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ రహదారిపై టపాకాయలు పేల్చారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ , మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, రైతు సమన్వయ మండల మాజీ అధ్యక్షులు భాస్కర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్స్ శేఖర్ ముదిరాజ్ , నాగుల్ నాయక్ , మాజీ ఎంపీటీసీ నిరంజన్ ,వెంకటయ్య, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

అచ్చంపేట :మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను సోమవారం తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్ , మైనారిటీ లీడర్ అమీనుదిన్ కౌన్సిలర్స్ రమేష్ రావు, కుత్బుదిన్మ సింగల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, యూత్ అధ్యక్షులు రాకేష్ వర్మ , జానీ ,రవి , రాజు, పరశురామ్, శశి, నిరంజన్, అజ్జు తదితరులు పాల్గొన్నరు.

పెంట్లవెల్లి: మండలం కేంద్రంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచ్‌లు, నాయకులు, పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి :మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి బాణసంచా కాల్చి ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాము యాదవ్, మండల రైతు రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య యాదవ్, జొన్నల బోడ మాజీ సర్పంచ్ ఇందిరా రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని ఊరుకొండ మండల కేంద్రంలోని స్టేజి దగ్గర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఊరుకొండ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఊరుకొండ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస తెలిపారు.

సర్ సి వి రామన్ ఒలంపియాడ్ పరీక్ష లో ఎస్. ఆర్. విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- తెలకపల్లి

సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సర్ సి.వి.రామన్ ఒలంపియాడ్ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన ఎస్. ఆర్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించడంతో మండల ప్రజలు విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ గర్ జిల్లాలో ఎస్. ర్ పాఠశాలకు చెందిన ఐదవ తరగతికి విద్యార్థి జె. సంయుక్త జిల్లాస్థాయి మొదటి ర్యాంక్, ఏడవ తరగతికి చెందిన సిద్దార్థ జిల్లా స్థాయి రెండవ ర్యాంక్ సాధించడంతో హైదరాబాదు నగరంలో ర్యాంకులు సాధించిన ఎస్ ఆర్ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు బహుమతులను అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు రావు రమేష్, సుచిర్ ఇండియా వ్యవస్థాపకులు లయన్, డాక్టర్ కిరణ్, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

యుపిఎస్ పై యుద్ధభేరి పోస్టర్ విడుదల

నవతెలంగాణ- కల్వకుర్తి

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఎస్ స్థానంలో యుపిఎస్ అమలకు వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మార్చ్ 2 చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి యుపిఎస్ పై యుద్ధభేరి పోస్టర్ విడుదల స్థానిక ఎమ్మార్వో ఇబ్రహీం చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యయులు కావున ఈ సమస్య పైన పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీనికి పాత పెన్షన్ లో ఉన్న మేము కూడా మీకు సంపూర్ణం మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ మార్చి 2 న నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి ఆఫీసులో సిపిఎస్ ఓ పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ సైదులు డివిజన్ అధ్యక్షులు రాజేందర్ టీఎన్జీవో అధ్యక్షులు సురేష్ గౌడ్ కల్వకుర్తి అధ్యక్షులు మల్లేష్ ప్రధాన కార్యదర్శి రమేష్ చారగొండ మండల అధ్యక్షుడు రాములు వెల్దండ మండల బాధ్యులు స్వామి నరేష్ కోటేష్ రాజు మల్లేష్ రవి ప్రసాద్ విజయ్ శంకర్ శ్రీనివాసులు ఆంజనేయులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మండలంలోని మార్చాల గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి..

నవతెలంగాణ అచ్చంపేట

పదర మండలం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం రాయలగండీ బ్రహ్మోత్సవాలు జాతర ను జయప్రదం చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అంబేద్కర్ ప్రజా భవన్ లో బ్రహ్మోత్సవాలు నిర్వాహణ, ఏర్పాట్లు పై సంబంధిత శాఖ అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మార్చి 4వ తేదీ నుండి జరిగే శ్రీ రాయల గండి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ ,పంచాయతీ రాజ్, హెల్త్, పోలీస్ ,సంబంధిత శాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు....జాతరకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం ఇతర వసతులు కల్పించాలి , ఐదు రోజులపాటు జరిగే ఈ యొక్క జాతర కు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతున్నారు కాబట్టి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు దేవస్థాన కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

కల్తీ లేకుండా హోటల్స్‌లో భోజనం సదుపాయం కల్పించాలి

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని పలు హొటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు.పట్టణంలోని సుప్రభాత్ హోటల్ తో పాటు యస్.ఆర్ గ్రాండ్,వివిధ టిఫిన్ సెంటర్లు,రెస్టారెంట్స్ లలో నాగర్ కర్నూల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ టిమ్ తనిఖీలు చేశారు.. హొటల్ల లో రిశుభ్రత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కొన్ని హోటల్ యజమానులకు నోటీసు లు ఇచ్చి కేసులు నమోదు చేశారు.హొటల్ లలో ఫుడ్ శాంపిల్ సేకరించామని,కల్తీ నిర్ధారణ జరిగితే యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకుంటామని,హొటల్ సీజ్ చేస్తామని మనోజ్ తెలిపారు. ఎక్కడైనా కల్తీ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

20వ రోజుకు చేరిన ఒంటరి మహిళ దీక్ష..

- నవతెలంగాణ
- ఊరుకొండ

తమ వ్యవసాయ పొలం విషయంలో తన భర్తను

మోసం చేసి పొలం పట్టా చేసుకోవడమే గాక.. తన దగ్గర 12 లక్షలు తీసుకొని తనకు అన్యాయం చేశారంటూ ఒంటరి మహిళ ఎలుగొండ కవిత చేస్తున్న దీక్ష సోమవారం 20వ రోజుకు చేరుకుంది. ఊరుకొండ మండల పరిధిలోని జగబోయినపల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత గత 20 రోజులుగా చేస్తున్న దీక్షకు మద్దతుగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ సురేష్ యాదవ్ తో పాటు కల్వకుర్తి తాలూకా జేఏసీ చెర్మెన్ కానుగుల జంగయ్య, ప్రజానాట్య మండలి ఉపాధ్యక్షులు బొల్లె జగన్, రంగారెడ్డి జిల్లా దండోరా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, భాజపా సీనియర్ నాయకులు తాడెం చిన్న, కేవీపీఎస్ నాయకులు రవిమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహా నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ అచ్చంపేట

మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహా నిధి చెక్కులను సోమవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పంపిణీ చేశారు. పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని అర్హత గల పేద ప్రజలందరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

జోగులాంబ గద్వాల

మంగళవారం | ఫిబ్రవరి 18. 2025 | www.navatelangana.com

ప్రజావాణికి 28 ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (28) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాదా బైనామాలో కొనుగోలు చేసిన స్థలాలకు న్యాయం చేయండి.

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో సర్వే నంబర్ 338 ఈ 1/1/1 గల నాలుగు ఎకరాల 12 గుంటల భూమిని గతంలో పశువుల దొడ్ల కొరకు అట్టి యజమాని అయిన వడ్డే ఎల్లప్ప ధర్మన్న అనే వ్యక్తి నుండి గ్రామానికి చెందిన మిడిదొడ్డి తిమ్మప్ప, గరిమిరెడ్డి,నడ్డి రంగప్ప, బాపని నరసింహులు, ఓబులప్ప, చిన్న మునెప్ప, సొంటి రంగప్ప, అనేవారికి అట్టి భూమిని పశువుల దొడ్ల కోసం గ్రామ పెద్దల సమక్షంలో గతంలో రాతపూర్వకంగా సాదా బైనామా ప్రకారంగా కొనుగోలు చేసుకుని ఒప్పందం చేసుకున్నామని అయితే గుట్టు చప్పుడు కాకుండా మాకు చెందాల్సిన భూమిని వడ్డె ధర్మన్న అనే వ్యక్తి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గారికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అట్టి కబ్జాలో ఉన్న మాకు న్యాయం చేయాలని నీలహళ్లి గ్రామ బాధితులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

స్మశాన వాటికలో విద్యుత్ మోటార్ చోరీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్మశాన వాటికలో దొంగలు పడారంటా ఆలస్యం వెలుగులోకి వచ్చింది. కేటిదొడ్డి మండలంలోని ఓ గ్రామ పంచాయతీకి చెందిన స్మశాన వాటికలో ఉన్న విద్యుత్ మోటార్ గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. తెలిసి చేశారా?? తెలియక చేశారా అనేది ప్రశ్నగా మారింది. అదే విధంగా గ్రామంలో చెత్త సేకరించేందుకు ఉపయోగించే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ టైర్లు కొత్తవి మార్చి పాతవి వేశారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... స్మశాన వాటిక గేట్లు తెరుచుకోవడం వల్ల ఎవరైన ఎత్తుకెళ్తారేమో అని ముందు జాగ్రత్తగా గ్రామానికి చెందిన వాటర్ మెన్, మరో ఇద్దరు భద్రంగా తీసి పెట్టారంటూ... రేపోమాపో స్మశానవాటికలో ఫిట్ చేస్తారంటూ తేలికగా సమాధానం ఇచ్చారు. మండలాధికారికి ఫిర్యాదు చేయడంతో... గ్రామాధికారి ఇలా చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఇంతకు స్మశాన వాటికలో ఉన్న విద్యుత్మోటార్ ఏమైనట్లు??గ్రామ సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాన్ని పర్యవేక్షిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులు ముగించుకుని వెళ్లిపోవడంతో గ్రామాలలో పర్యవేక్షణలేక... గ్రామ పంచాయతీకి సంబంధించిన వస్తువులు దొంగలు ఎత్తుకెళ్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు



నవతెలంగాణ - గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని కలిసిన సోంపురం, యర్సన్ దొడ్డి, సుల్తాంపురం గ్రామాల ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే ద్వారా ప్రొసీడింగును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని మూడు గ్రామాల ప్రజలు పూలబుకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు.కేటీ దొడ్డి మండలంలోని సోంపురం గ్రామంలో 11 కె.వి సబ్ స్టేషన్ ను ప్రభుత్వంతో మాట్లాడి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయించినందుకు గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన సోంపురం, యర్సన్ దొడ్డి, సుల్తాంపురం గ్రామాల ప్రజలు, నాయకులు ఆనందం వ్యక్త పరిచారు ఈ ప్రాంతంలో ఎప్పటి నుంచో సబ్ స్టేషన్ కావాలని రైతులు ఎన్నో రోజులుగా కోరుతూ ఉండగా ఆ గ్రామాల చిరకాల కోరిక ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో సోంపురం గ్రామానిక11 కె.వి సబ్ స్టేషన్ మంజూరు కావడంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. సబ్ స్టేషన్ కు సుమారు రు. 354.71 లక్షల నిధులు సైతం విడుదల చేశారు. సబ్ స్టేషన్ వల్ల నాణ్యమైన కరెంటు రావడంతో సాగునీరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని దానివల్ల ఆరుగాలం పంటలు పండించవచ్చని దాంతో మా సమస్యలు తీరిపోతాయని తెలిపారు. స్వయానా రైతు ఐన మా ఎమ్మెల్యే కి రైతుల బాధలు తెలుసు కాబట్టే సాగు నీటికి, తాగు నీటికి, ఇబ్బంది లేకుండా కరెంటు అందుబాటులోకి వస్తే బతుకులు బాగు పడతాయని ముందు చూపు ఉన్న నాయకుడని కొనియాడారు. సోంపురం, యర్సన్ దొడ్డి, సుల్తాన్ పురం గ్రామస్తులు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, విద్యుత్ శాఖ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులందరికీ ఆపరా నెంబర్ ను జనరేట్ చేయాలి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని యుపిఎస్ భీమ్ పురం పాఠశాలను సందర్శించి విద్యార్థులందరికీ ఆఫర్ నెంబర్ ను జనరేట్ చేయాలని ఉపాధ్యాయ బృందానికి తెలియజేయడమైనది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా చేయాలని వంట వారికి ఆదేశించారు.. జడ్.పి.హెచ్.స్ హైస్కూల్ రేవలపల్లి పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు సమయం తక్కువగా ఉన్నందున బాగా చదివి 100% ఫలితాలు తీసుకురావాలని, ప్రతి ఒక్క మార్కు ఇంపార్టెంట్ అని సమయాన్ని వృథా చేయకుండా మంచి మార్కులు తీసుకురావడానికి ప్రయత్నించాలని పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని, టైం టేబుల్ తయారు చేసుకుని ప్లాన్ ప్రకారం చదవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తది ఇతరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సి ఇంటర్నల్ మార్క్స్ తనిఖీ



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలో ఉప్పేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు లో ఇంటర్నల్ మార్క్స్ తనికి బృందం లో విజయ్ శివకుమార్ జిహెచ్ఎం తెలుగు ,సోషల్ లక్ష్మీనారాయణ మాథ్స్, ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, శ్రీ జగదీశ్వర చారి హిందీ ,ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రయోగశాల కృత్యాలు ప్రాజెక్టులు స్లిప్ టెస్టుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది.. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాలలోని పదవ తరగతి బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని లిస్టుల రూపంలో చూపించగా విద్యార్థులు వారి రికార్డులను తెచ్చి తనిఖీ బృందానికి చూపించి రికార్డులలోని మార్కులు మరియు లిస్టులోని మార్కులు సరిచూసుకొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆన్లైన్లో నమోదు చేయుటకు ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో 10వ తరగతి బోధించే పి నారాయణ రావు ప్రతాప్ రామకృష్ణ , శ్రీకాంత్ రెడ్డి , రాజేందర్ ,శ్రీ జయరాజు , సుధాకర్ సంపత్ కుమార్ యువరాజు స్వప్న రాజ్యలక్ష్మి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సహకారం

• రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం గ్రామాలను ఎంపిక చేసిందని, ప్రభుత్వం అందించే సహాయంతో లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ గౌతమ్ అన్నారు. సోమవారం ఇటిక్యాల మండలంలోని బట్లదిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఫేజ్-1 ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసి ఆయన గ్రామంలో లబ్ధిదారుల ఇండ్ల స్థలాలను పరిశీలించారు. కొత్త ఇళ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మండలంలో ఒక మోడల్ గ్రామాన్ని ఎంపిక చేసిందని, ఆ క్రమంలో మీ గ్రామం ఎంపికైనందున లబ్ధిదారులు తమ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. పునాది నుండి బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత, ప్రభుత్వ నిధులు లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో మొత్తం 5 లక్షల రూపాయలను నేరుగా జమ చేయబడతాయని వివరించారు. మేస్త్రీలు అందుబాటులో ఉంటారని, పంచాయతీ సెక్రటరీ మీ ఇంటి దగ్గరకు వచ్చి ఎప్పటికప్పుడు ఫోటోలు తీసుకుని ప్రభుత్వానికి పంపిస్తారని అన్నారు. ఎవరైనా మధ్యవర్తులు డబ్బు కోరితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. పాత ఇళ్ల మరమ్మతు లేదా విస్తరణకు ప్రభుత్వం నిధులు అందించదని తెలిపారు. లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్య, ఎస్.ఈ. భాస్కర్ రెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్, ఎంపీడీఓ అజర్ మోహినుద్దీన్, పంచాయత్ సెక్రటరీ నివేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త మండలాల రూపకల్పన కావాలి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

నూతన మండలాల కోసం జనం కదం తొక్కారు. వందల మంది కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కొత్త మండలాలు కావాలని నినదించారు. గద్వాల నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయని. అదనంగా మరో ఐదు మండలాలు ఏర్పాటు చేయాలని. కోరుతూ అలంపూర్ లోని మరో రెండు మండ లాలు ఏర్పాటు చేయాలని. కోరుతూ వందలాదిమంది ఉదయము 11 గంటలకే. కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రాలు ఇవ్వడానికి భారీ ఎత్తున కదిలి వచ్చి నినాదాలు చేశారు. ప్రజల సౌకర్యార్థం పెద్ద గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల వద్దకు పాలన కోసం కొత్త ప్రాంతాల ఇతో దిక అభివృద్ధి కోసం నియోజక వర్గాల్లోని ప్రాంతాలు. అభివృద్ధికి నోచుకోని పెద్దగా పెద్ద గ్రామాలు. ఉప్పేరు. పూడూరు. మేడికొండ, బలిగెర. మాచర్ల. నందిన్నె ఆలూరు బిజ్జారం,ఎల్కూరు ,చింత రేవుల. డ్యాం .లాంటి ప్రాంతాలు మండలాలు కావాలని కోరుతున్న విషయం.కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటితోపాటు అల్లపాడు గ్రామస్తులు కూడా వచ్చారు తమ గ్రామాలు కూడా అభివృద్ధి చెందులేనని అభివృద్ధి చెందడానికి ప్రభుత్వము ప్రయత్నం చేయాలని కోరారు. గద్వాల నియోజక వర్గంలో మరో ఐదు మండలాలు కచ్చితంగా కావాలని ప్రజలు కలెక్టర్ కి విన్నవించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికలలోపు కొత్త మండలాల రూపకల్పన కావాలని ఆయా గ్రామాల ప్రతినిధ్యాన్ని ప్రభుత్వమే పరిశీలించి మండలాలను ఎంపిక చేయాలని ప్రతి 20 వేల జనాభాకు ఒక మండలం కావాలని కోరారు. ముఖ్యంగా చాగదోన. మిట్టదొడ్డి స్టేజీలను .కూడా పరిగణ లోకి తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. బలిగారా. మాచర్ల లాంటి పెద్ద గ్రామాలు మండలం తో పాటు మున్సిపాలిటీలుగా రూపుదిద్దుకోవాలని కోరారు. ధరూరు, మల్దకల్, ఇప్పటికే బాగా అభివృద్ధి చెందాయని వాటిని మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. మండలాలతో పాటు ఎంపీటీసీలను పెంచాలని. ఇప్పటికీ గ్రామపం చాయతీలుగా రూపుదిద్దుకొని 500 జనాభా గలిగిన గ్రామాన్ని కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలంపూర్ లోని మేడికొండ. వెంకటాపూర్ .లాంటి ప్రాంతాలను మండలాలుగా ఇవ్వాలని కోరారు. మేడికొండ మండలం కావాలని ఇప్పటికే ప్రభుత్వం దగ్గర ప్రతిపాదన ఉందని దాన్ని వెంటనే అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరాములు. అచ్చన్న గౌడ్. మోహన్ రావు. సిపిఐ. అతికుర్ రెహ్మాన్ . ప్రభాకర్ . టీపీఎఫ్. ఆంజనేయులు సీపీఐ(ఎం) వెంకట్ స్వామి. ఐజ అఖిలపక్ష కమిటీ ఆంజనేయులు. హనుమంతు. టవర్ మక్బూల్ . రామకృష్ణ. నరసింహ. రఘునాథ్ రెడ్డి. మరియు వివిధ మండలాల వివిధ గ్రామాల గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొనీ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రెండు పడక గదుల ఇళ్ళను వెంటనే పంపిణీ చేయాలి: సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి రెండు పడక గదుల ఇళ్ళను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాటరీ పద్ధతిలో ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయవలసిందేనని అన్నారు ఇంతకు ముందు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందారని, లబ్ధిదారులకు పెళ్లిలు అయ్యాయని తదితర అనేక కారణాలతో కొంతమందిని 99 మంది లబ్దిదారులను జాబితా నుండి తొలగించడం సరైంది కాదన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగము ఆయా వార్డులో ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక పారదర్శకంగా జరిగిందని,సమగ్ర విచారణ తర్వాతనే అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారని అటువంటి వారిని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు ఎవరు ఒత్తిడి చేస్తే లబ్ధిదారులను ఎంపిక చేశారు, ఎవరు ఒత్తిడి చేస్తే లబ్ధిదారులను తొలగించారో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రెండు పడక గదుల నిర్మాణం పూర్తయినప్పటికి పంపిణీలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు ఇప్పటికే లబ్ధిదారులు శిథిల ఇండ్లలో,అద్దెనివాసాలలో జీవనం వేల రూపాయలు అద్దెలు చెల్లించి నివసిస్తున్నారని, కొంతమంది లబ్ధిదారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని దశలవారి ఆందోళనలకు సిద్ధం అవుతున్నామని అందులో భాగంగా మార్చి మొదటి వారంలో 2 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామని దీక్షల సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు పోరాటాల ద్వారా మాత్రమే లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ జరుగుతుందని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో హాజరై దీక్షలో జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, రెండు పడక గదుల లబ్ధిదారులు రాజేష్ నరేందర్ గంజీపేట ఆంజనేయులు ఇమ్రాన్ జయన్న పార్వతి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డి రైతు మరియు విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై, అపారమైన నిబద్ధతను ప్రదర్శించారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమ అయిన రూ. 95,400కి అదనంగా స్వంతంగా జోడించిన మొత్తం, మొత్తం రూ. 1,00,000ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ. లక్ష్మీకాంతారెడ్డి గారి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు,పౌష్టిక ఆహారపదార్థాలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,మంద మల్లికార్జున్ ,ప్రతాప్ రెడ్డి,రాము, రవి,నర్సింహా ,మద్దిలేటి ,రాంకుమార్, కృష్ణ,మధు,తిక్కయ్య పాల్గొన్నారు.

మల్దకల్ : మండలం తాటికుంట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు బి ఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. రాష్ట్ర నాయకుడు మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ జిల్లా నాయకులు బాస్ హనుమంతు నాయుడు గారి ఆదేశానుసారం కెసిఆర్ కు పాలా భిషేకం చేసి మొక్కలు నాటి స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్సులు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద మధుసూదన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గౌడ్ మండల నాయకులు శేఖర్ నాయుడు, తిరుమలేష్ ముని, బుడుకోళ్ల నర్సింలు, మిడిగల్ దీన్నే తిమ్మప్ప, తుంగ గజ్జల అన్న హాసన్ భాష, డాక్టర్ మహేంద్ర గౌడ్ ,దాసప్ప ,మునెప్ప, మల్లాపురం, నరసింహులు, గౌరాన్న బుడుకోల్ల వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

గట్టు : కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గట్టు మండల బీఆరెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బస్వారాజ్,జయసింహ రెడ్డి,మాజీ సర్పంచ్ సామెల్,ఎస్.రాము నాయుడు,టీఆరెఎస్ వెంకటేష్,రోల్లి కృష్ణ,బాసు గోపాల్,తిమ్మప్ప గౌడ్, రాయ పురం వీరేష్,రాజు నాయుడు,కొళాయి భాస్కర్, బాసు నాయుడు,గుడిసె నర్సింహులు, బత్తలాయ్య, రవి,కంగారు తిమ్మప్ప,గౌళ్ళ నర్సింహులు, ఎస్ ఆంజనేయులు,జక్కి ఆంజనేయులు, రాజ్ గోపాల్,కృష్ణ,చిన్న ఈరప్ప, గదగుండు పెద్ద తిమ్మప్ప, కెసిఆర్, కౌరెప్ప,లోకేష్, తిమ్మారెడ్డి, సల్కాపురం చాకలి గురు,రాజు, ఈరన్న, దినకర్, భీమేష్,నాయుడు,రవి,కుర్వ ఈరన్న, నల్లగట్టు రాముడు, తదితరులు పాల్గొన్నారు.

గట్టు :కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి,1000 మొక్కలను నాటిన మాజీ జడ్పీటీసీ,జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులుబాసు శ్యామల హనుమంతు నాయుడు బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గట్టు మండలం బల్గెర గ్రామంలో ఫారెస్ట్ నందు 1000 మొక్కలు నాటి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బసవరాజ్,నూర్ పాషా,పార్టీ సీనియర్ నాయ కులు ఎస్.రాము నాయుడు,బాసు గోపాల్, తిమ్మప్ప గౌడ్,బాసు బొజ్జయ్య నాయుడు, రాయపురం వీరేష్,రాజు నాయుడు,కొళాయి భాస్కర్,కంగారు తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు

గట్టు: స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ తప్పెట్లమొర్సు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వారి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పాడ్స్, పెన్స్, స్టిక్ పెన్స్ మొదలగు విద్యా సమాగ్రిని 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేశారు కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు మోహన్ గౌడ్ ఎం వీరేష్ హల్లిబాబు లచ్చ గౌడ్ బి శేఖర్ బి నర్సింలు నరేంద్ర హరి పాల్గొన్నారు.

సరితమ్మ నూతన గృహా ప్రవేశానికి హాజరు

- నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి..

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్ ఎదురుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నూతన గృహా ప్రవేశ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి..కన్సూమర్ ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ తదితరులు హాజరైనారు. వీరి వెంట ఓబిసి జిల్లా చైర్మన్ నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

బస్సు రెండు బైకులు డి ఒకరు మృతి

-మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్ర సమీపంలో బస్సు రెండు సైకిల్ మోటార్ లో ఢీకొనడంతో ఒకరి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని పేరు కురువ ఈరన్న ఈయనది మద్దెలబండ గ్రామం కి చెందినవారుగా గుర్తించారు ఇంకొక వ్యక్తి అమరవాయి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

అనారోగ్యంతో గోకారప్ప మృతి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో కురువ పెద్ద గోకారప్ప అనారోగ్యంతో మృతి చెందారు. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి, పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, గిడ్డప్ప, గోకారప్ప, షామలీ, అంజీ, బోంబాయి దేవేందర్, ఈరప్ప,మరియు తదితరులు ఉన్నారు..

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ - ధరూరు

గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన పోరాటాల సందర్భంగా తెలంగాణలో నవ తెలంగాణగా మారిందని ఆ సందర్భంగా కెసిఆర్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్ నాయుడు అబ్రహం వెస్లీ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

నూతన గృహా ప్రవేశానికి శృతి హాజరు

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్ ఎదురుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నూతన గృహా ప్రవేశ కార్యక్రమానికి ముందస్తుగా ఆదివారం నాగర్కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బంగారు శృతి పాల్గొ న్నారు. కార్యక్రమంలో అయ్యప రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు,సద్దనోముపల్లి గోపాల్ జగదీష్, జివిల్. చందు, అశోక్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, క్రాంతి, దడవాయి నర్సింహులు, మహిముద్,మేస్త్రీ కృష్ణ,జలీల్,మహేష్ నాయుడు, లక్ష్మణ్ ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా మునేశ్వరి,యం.ఎన్.ఒ.గా పవన్ కుమార్,యం.ఇ.ఒ.గా శ్రావణి,డి.ఇ.ఒ.గా శ్రీకాంత్, కలెక్టర్ గా క్రిష్ణ తేజ వివిధ విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు.ఈ కార్యక్ర మంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జి సురేష్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు రాజేశ్వర్ రెడ్డి ప్రదీప్ కుమార్, నాగేశ్వరరావు, శుభ, రమ ఐమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

మంగళవారం | ఫిబ్రవరి 18. 2025 | www.navatelangana.com

ప్రజావాణికి 18 ఫిర్యాదులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలెం, ఆర్డిఓ రాంచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి మొక్కను ఎదిగే విధంగా చూద్దాం



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి మొక్క ఎదిగే విధంగా చూడాల్సిన బాధ్యత తమరి అందరిపై ఉందని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని నర్సరీని వారు పరిశీలించారు .ఈ సందర్భంగా నర్సరీలో మొక్కలను క్రిమి కీటకాలు చీరపురుగులు సో క్క కుండ చూడవలసిన బాధ్యత ఇంతలా ఉందన్నారు నర్సరీలో ఉన్న ప్రతి ఒక్క మొక్కలు ఎదిగే విధంగా పరిశీలించి మొక్కలకు రోగాలు వ్యాపించకుండా వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కులగణన మళ్లీ చేయాలని వినతి



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేపట్టిన కులగణన సర్వే లో అన్యాయం జరిగిందని, మళ్లీ కులగణన చేపట్టాలని సోమవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట అదనపు కలెక్టర్ బెన్ శాలెం కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివరాం రెడ్డి, సత్య రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 35 వేల జనాభా ఉన్న మున్నూరు కాపు కులగణనలో తక్కువ చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సరైన కులగణన చేపట్టాలని మున్నూరు కాపు వారికి న్యాయం చేయాలని కోరారు.

పేటలో మున్సిపల్ సమస్యలు పరిష్కరించాలి

- శివన్న సైన్యం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మున్సిపాలిటీ కమిషనర్ గా భోగేశ్వర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా శివన్న సైన్యం, యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు సోమవారము నారాయణపేట పట్టణంలో నెలకొన్న సమస్యల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు. స్వతంత్ర నిర్ణయం (ఎవరి ఒత్తిడి లేని) మీ అధికార పాలనలో మీ మార్క్ చూపించాలని, ప్రధాన రహదారిపై దుకాణ యజమానులు స్థలాలను కబ్జా చేసిన వాటిని స్వాధీనం చేసుకోవాలని, అనుమతులు లేకుండా రోడ్లపై వ్యాపారం చేస్తున్న వాటిపై సత్యనారాయణ కమాన్ దగ్గర మునిపల్ స్థలాన్ని కబ్జా చేసుకొని వెలిసిన హోటల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు కమిషనర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివన్న సైన్యం యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

అంతర్గత మార్కుల నమోదు పరిశీలన

నవతెలంగాణ - నారాయణపేట

మార్చి 22వ తేదీ నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు పేట జిల్లాలో తేదీ 17 -2-2025 ప్రారంభమైనది. విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు, హిందీ, ఆంగ్లము, గణిత శాస్త్రము, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రం, సాంఘిక శాస్త్రము ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేయడం జరుగుతుంది. ఈనెల 21 నుంచి ఆన్లైన్లో మార్కులు నమోదు చేయవలసి ఉంటుంది. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేశారు.17-2-2025 రోజు నారాయణ హై స్కూల్, వైదిక్ పాఠశాలను విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా మార్కులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంతర్గత మార్కుల నమోదు బృందం భారతి, భాను ప్రకాష్, లక్ష్మణ్, నారాయణ హై స్కూల్ ప్రిన్సిపల్ జి.సవిత, భరత్, వైదిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ వివిధ సబ్జెక్టు ఉపాధ్యా యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - మదనాపురం

మానవ పురం మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకుని కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో కీలకపాత్ర పోషించి స్వరాష్ట్ర కళను నెరవేర్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుంది అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీల అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

21న పేటకు ముఖ్యమంత్రి రాక



నవతెలంగాణ - నారాయణపేట

ఫిబ్రవరి 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఫోటో ఎగ్జిబిషన్ స్టేజి ఇతరత్రా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం ఈనెల 21న వస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాల టీచింగ్ హాస్పిటల్ 100 పడకల ఆసుపత్రి నర్సింగ్ కళాశాల రెండు పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణాలు పెట్రోల్ బంక్ మహిళా సమాఖ్య భవనాలు శంకుస్థాపనలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలెం, ట్రైని కలెక్టర్ గరీమా నరుల, అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్డీవో రామచంద్రనాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ కిషన్, సీఐలు శివశంకర్, రామ్ లాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం కోసం ఏదురుచూపులు



నవ తెలంగాణ - ఊట్కూర్

చౌక ధార దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఇప్పటికే దాదాపు రెండు మూడు సార్లు ప్రభుత్వం ప్రకటిస్తుంది కానీ బియ్యం మాత్రం పంపిణీ పై మండల ప్రజల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటనలు చేస్తున్నడంతో లబ్ధిదారుల్లో ఆశ నెలకొన్నది నెలల తరబడి నుండి సన్న బియ్యం కోసం పేద ప్రజలు ఎదురు చూసి అసలు సన్న బియ్యం ఎప్పుడు పంపిణీ చేస్తారు అనే సంసిద్ధంలో ఉండిపోయే పరిస్థితి మండల ప్రజల్లో ఎదురవుతుంది సన్న బియ్యం చౌకధర దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఇప్పటికే రెండు మూడు సార్లు ప్రభుత్వం ప్రకటించిందని ప్రజలు పేర్కొంటున్నారు మరో పక్క ఉగాది నుండి చౌక ధార దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తామని ప్రభుత్వ0 చెప్పటం జరిగింది ఈ విషయంపై సర్కార్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకులు కనిపించడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు తాము అధికారంలో వస్తే పేదలకు చౌక ధార దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని కాంగ్రెస్ వారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి అవుతున్న నేటి వరకు సన్న బియ్యం పంపిణీ చేయకపోవడం తో ప్రజలు సన్న బియ్యం ఎప్పుడు సరఫరా చేస్తారో అని ఎదురుచూస్తున్నారు ఈసారైనా పేదలకు సన్న బియ్యం కు నోచుకుంటాము లేదో అని సంసిద్ధంలో మండల ప్రజలు లబ్ధిదారులు ఉండిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు చర్చించుకుంటున్నారు మార్కెట్ లో సన్న బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి దీంతో పేద ప్రజలు సన్న బియ్యం మార్కెట్ లలో ఉన్న రేటుకు కొనే ఆలోచన రాణి పరిస్థితి ఎదురవుతుంది ప్రభుత్వం చౌక ధార దుకాణాల నుండి ఎప్పుడు సన్న బియ్యం సరఫరా చేస్తుందో అని ఆశతో ఎదురుచూసి పరిస్థితి నెలకొన్నది

మరికొన్ని వారాలు సన్న బియ్యం కోసం ఆగాల్సిందే...!

దొడ్డు బియ్యం సరిగ్గా లేదు ?

చౌక ధార దుకాణాల ద్వారా సన్న బియ్యం పొందాలంటే మరి కొన్ని వారాలు ఆగాల్సిందే అని ప్రజలలో చర్చ జరుగుతుంది సన్న బియ్యం పంపిణీ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది మరోపక్క ఉగాది వరకు సన్న బియ్యం పంపిణీ చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది ఉగాది కి సన్న బియ్యం సరఫరా అవుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు ఉగాది వరకు సన్న బియ్యం కోసం వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు మరోపక్క చౌకధర దుకాణాల నుండి సరఫరా అయ్యే బియ్యం సరిగ్గా లేవని అన్నం వండితే ముద్దగా అవుతుందని రుచిగా లేదని ప్రజలు వాబోతున్నారు మండల వ్యాప్తంగా 26 చౌక ధార దుకాణాలు ఉన్నాయి వీటికి గాను 13300 రేషన్ కార్డు దారులు ఉన్నారు ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు కావటంతో మరింత రేషన్ కార్డులు పెరిగే అవకాశం ఉంది రేషన్ కార్డులు పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం చౌక ధారా దుకాణాల డీలర్లకు ఈనెల కొంతమేరకు బియ్యం కోట పెరిగినట్లు సమాచారం రాబోయే రోజుల్లో సన్న బియ్యం సరఫరా అవుతుందని ఏం చక్కగా తినొచ్చని ప్రజలు భావించుకుంటున్నారు ఈ ఉగాదికైనా ఆశ నెరవేరేలా చూడవలసిన



బాధ్యత ప్రభుత్వంపై ఎంతేనా ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

చుక్కలు చూపిస్తున్న సన్న బియ్యం ధరలు

ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో సన్న బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి కిలో సన్న బియ్యం రూ.50 నుంచి రూ 60 రూపాయల వరకు ధరలు పలుకుతున్నాయి సన్న బియ్యం వినియోగం యొక్క కావడంతో ధరలు పెరిగిపోతున్నాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు మరోపక్క ప్రభుత్వం పంపిణీ చేసే దొడ్డు బియ్యాన్ని కొన్ని కుటుంబాలు తినకుండా అమ్ముకుంటు న్నాయని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి సన్న బియ్యం పేద ప్రజలు కొని తినాలన్న కొంతవరకు ఇబ్బందికరంగా మారిందన్న విషయం బహిరంగ చెప్పుకున్నదే ఏది ఏమైనా ప్రభుత్వం స్పందించి త్వరలోనే చౌక ధార దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి : ఏఐపీకేఎంఎస్

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో పేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు హాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగ ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 - 26 సంవత్సరం వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కానీ, ఉపాధి హామీ కూలీలకు నిధులు కేటాయింపు పెంచలేదని అన్నారు. దేశ ప్రజలకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు నిధులు 2023 లో 73 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ సంవత్సరం 68 వేలకోట్లు మాత్రమే పెంచిందని అన్నారు. ఈ సంవత్సరం పెంచి ఇవ్వకపోవడం నిరాశ పరిచిందన్నారు. ఇది కూలీల పేద ప్రజల రైతుల వ్యతిరేక బడ్జెట్ గా అభివర్ణించారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు వ్యవసాయ పెట్టుబడుల ధరలు గణనీయంగా పెరిగిపోతున్న తరుణంలో ధరలను నియంత్రించక పోవడం పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దోపిడీ దారులకు మార్కెట్ ను అప్పగించడమైందన్నారు. ముమ్మాటికీ ఇది పెట్టుబడిదారుల బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ రంగంలో 80 శాతం 12 కోట్ల మంది వ్యవసాయ కూలీలు గా పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుల కై సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలు వ్యవసాయంపై ఆధారపడిన వారు యంత్రాల సహాయంతో సాగు పెరిగింది. పనులు దొరకక వలస వెళుతున్నారు. ఉపాధి హామీకి నిధులు, దినాలు 200 పెంచక పోగా, పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఎత్తివేయుటకై కుట్ర చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల కోసం సంక్షేమ పథకాలైన ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా ద్వారా 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు 57 ఏళ్లకు కొత్త పెన్షను తక్షణమే మంజూరు చేయాలని వ్యవసాయ కూలీలందరికీ జీవిత బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి రుణమాఫీ రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఎస్ కే య కలిసి రైతు వ్యవసాయ కార్మికుల ఐక్య ఉద్యమాలకు సంఘ నిర్మాణాలను విస్తరింప చేయాలన్నారు. అనంతరం నూతన జనరల్ బాడీ ని ఎన్నుకున్నారు. నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, మండల ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు, బాలు, గని మోని బండ వెంకటయ్య, కోటకొండ బోయ లక్ష్మప్ప, చెంచు కృష్ణ, దాసప్ప మండలంలోని ఎనిమిది గ్రామాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం 8 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదని, అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులైన పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధు నాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా



పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

10వ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న సింగారం ఎక్స్ రోడ్ దగ్గర స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా సోమవారం నిర్వహించిన శిబిరానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. సబ్జెక్టుల పై పట్టు సాధించడానికి కష్టపడి చదవాలన్నారు. ప్రతిరోజు సబ్జెక్టుల పై ఉపాధ్యా యులతో అవగాహన పెంచుకొని చదవాలన్నారు. హార్డ్ వర్క్ చేస్తేనే ఏదైన సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు 15 రోజుల ముందు అన్ని సబ్జెక్టులు ప్రిపేర్ కావాలన్నారు. అనంతరం ఆల్ ఇన్ వన్ క్వశ్చన్ బ్యాంక్ లను మరియు బీ.సి. వెల్ఫేర్ మంత్రి ఇన్స్పిరేషన్ లెటర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ కలీం, డీఆర్డిఓ మొగులప్ప, డిపిఆర్ఓ రషీద్, ఉపాధ్యాయులు, స్వామి, సంగీత, నారాయణ రెడ్డి, మధు, మహేష్, మధుసూదన్ రావు, వసంత రావు, కనకప్ప, శ్రీలక్ష్మి, రోజమని, శివప్రసాద్, వార్డెన్లు, మాసూద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



కనిపించని స్పీడ్ బ్రేకర్లు

- ప్రమాదాల నివారణ సూచిక బరికేట్స్

- వేగంగా వెళ్తున్నాం టిప్పర్లు వాహనాలు

నవ తెలంగాణ - ఊట్కూర్

స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా వాహనాలు అతివేగంగా వెళుతున్నాయి వీధితో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారి పై మండల కేంద్రమైన ఊట్కూ ర్ చెక్పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా నారాయణపేట మక్తల్ ఉట్కూర్ తదితర ప్రాంతాల నుండి వెళ్లే వాహనాలు అతివేగంగా వెళుతున్నాయని దీంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని ప్రజలు బాబుతున్నారు నారాయణపేట మక్తల్ వెళ్తున్న ప్రధాన రహదారి ఆనుకొని ఊట్కూ ర్ కు వెళ్లడానికి క్రాసింగ్ ఉండడంతో వాహనాలు వేగంగా వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం కనిపిస్తుందని ప్రజలు రాబోతున్నారు చెక్ పోస్ట్ దగ్గర అలాగే ఉట్కూరుకు వెళ్లే దారి పై స్పీడ్ బ్రేకర్లు వేయాలని అనేకసార్లు అధికారుల దృష్టికి చూసిన వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత అధికారులు సూచికాల (బోర్డులు) బరికేట్స్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు స్థానికులు మండల ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

వేగంగా టిప్పర్లు ..?

మక్తల్ నారాయణపేట ప్రధాన రహదారిపై వెళ్లే ఇసుక టిప్పర్లు వేగంగా



వెళుతున్నాయని వాహనాలకు అడిగేవారే లేరని స్థానికులు మండల ప్రజలు వాహనదారులు ఆరోపిస్తున్నారు నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారిపై బస్సులు జీపులు ఆటోలు కన్నా ఎక్కువ శాతం ఇసుక టిప్పర్ లు దర్శనమిస్తున్నాయని టిప్పర్ లు వేగంగా వెళ్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇసుక టిప్పర్ వాహనంపై కవర్స్ లేని వాహనాలు ఎక్కువగా వెళుతున్నాయని దీంతో బాటసారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని



ఆరోపణలు ఉన్నాయి ఇసుక టిప్పర్ ల వేగం నియంత్రణ గురించి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వేగంగా వెళుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సమ్మెకు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

ప్రమాదాలు సంభవిస్తున్నాయి ?

చెక్ పోస్ట్ నుండి ఊట్కూ ర్ గ్రామానికి వెళ్లే రహదారి పై

వాహనాలు వేగంగా వెళ్తున్నాయి వేగం నివరించడానికి కొంతవరకు ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అలాగే రోడ్డు మధ్యన డివైడర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు గత 20 రోజుల క్రితం ద్విచక్ర వాహనాలు బస్సు ఢీకొని యువకుడు మృతి చెందగా ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు గత పది రోజుల క్రితం కొల్లూర్ గేట్ ఊట్కూ ర్ గ్రామాల మధ్య నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనదారులు ఢీకొని ఆరు మంది గాయాలైన సంఘటన చోటుచేసుకుంది ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు గతంలో కొనసాగాయి.